IndiaFirst
LIFE INSURANCE

**Publication: Leader** **Date: Thursday, 24th January, 2015**

**Edition: Visakhapatnam**

XAT.COM

### విశాఖ నుంచి ఇండియా ఫస్ట్‌లైఫ్‌కు

# ఐదు బృందాల ఎంపిక

**విశాఖపట్నం, జనవరి 24 (న్యూస్‌లీడర్):** హ్యాపీ ఇండియా ప్రాజెక్టు కోసం విశాఖ నుంచి ఇండియా ఫస్ట్‌లైఫ్‌కు ఐదు బృందాలు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 15 వేల మంది నుంచి టాప్ 25 జట్లను ఎంచుకోగా, వాటిలో ఐదు బృందాలు విశాఖ నగరానికి చెందినవి. విశాఖ వ్యాలీ స్కూల్ నుంచి ట్వింకిల్ స్టార్స్, రామకృష్ణ స్కూల్ నుంచి ఇండియన్ స్ప్రింగ్స్, బాలాజీ పబ్లిక్ స్కూల్ నుంచి ఎర్త్, ఎంఎస్‌ఎం స్కూలు నుంచి మైకా బృందాలు ఎంపికయ్యాయి. విద్యా రంగం, ఆరోగ్యం, ఇంధన పొదుపు, భద్రత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులు మెరుగైన సలహాలు, సూచనలు చేశారు. టాప్ 25 బృందాలకు రూ.50 వేల నిధులు విడుదల చేసినట్లు ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది.